శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 05 ఆగస్టు 2022



విద్యార్థులు హక్కుల పరిరక్షకుడిగా, సామాన్యుల రక్షణాయుధంగా, సామాజిక ఉద్యమకారుడిగా, తరం తరం నిరంతరం తపిస్తూ, నిస్వార్థ ప్రజాసేవ చేస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి, నాయకుడు తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ విద్యార్థి విభాగ అధ్యక్షులు సంపత్ నాయక్ కి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 05 ఆగస్టు 2022

అచ్యుతాపురం సెజ్ ప్రమాదాలను అరికట్టలేరా?

శతఘ్ని న్యూస్: విశాఖ నగరం సమీపంలో ఉన్న అచ్యుతాపురం ఎస్.ఇ.జెడ్. పారిశ్రామిక ప్రాంతంలో తరుచూ చోటు చేసుకుంటున్నప్రమాదాలు ఆందోళనకరంగా ఉన్నాయని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖలో ఎల్.జి. పాలిమర్స్ ప్రమాదం ఎంతటి విధ్వంసాన్ని సృష్టించిందో, ఎంతమంది ప్రాణాలను హరించిందో, వందలాది మందిని శాశ్వత అనారోగ్యానికి గురి చేసిందో ఎప్పటికీ మరచిపోలేము. అచ్యుతాపురం సెజ్ లో మంగళవారం సాయంత్రం దుస్తులు తయారుచేసే సీడ్స్ అనే కంపెనీలో విషవాయువు లీకై 125 మంది మహిళలు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలవడం దురదృష్టకరం. ఈ ఘటనకు ప్రజా ప్రతినిధులు, అధికార గణం నిర్లిప్తతే కారణం. ఇదే కంపెనీలో నెల క్రితమే ఇటువంటి ప్రమాదం జరిగింది. అప్పుడు 400 మంది అస్వస్థతకు గురయ్యారు. ఇది మళ్లీ పునరావృతం అయింది. అయితే ప్రమాదానికి కారణాలు ఏమిటో అటు అధికారులుగాని, ఇటు కంపెనీ ప్రతినిధులుగాని చెప్పకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రధానంగా ఔషధ, రసాయన, ఉక్కు, జౌళి కర్మాగారాలలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పరవాడ, దువ్వాడ, అచ్యుతాపురం పారిశ్రామిక ప్రాంతాల చుట్టుపక్కల కాలనీవాసులు, గ్రామస్తులు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో, ఏ విషవాయువు ప్రాణాలు తీస్తుందో అని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. రాష్ట్రం, దేశ ప్రగతికి పరిశ్రమలు ఎంతో అవసరం. అందులో ఎటువంటి సందేహం లేదు. అయితే ఆ ప్రగతి ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను పణంగా పెట్టి కాదు. పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలసికట్టుగా పనిచేయాలి. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ పకడ్బందీగా చేపట్టాలి. ఆరోగ్యకరమైన పారిశ్రామిక ప్రగతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవినీతికి తావులేని విధంగా పని చేయాలి. ఎటువంటి వైఫల్యం ఎదురైనా అందుకు ప్రభుత్వంలోని పెద్దలే బాధ్యత వహించాలి. దుస్తుల కర్మాగారం వాయు ప్రమాదంలో అస్వస్తులైన మహిళా కార్మికులకు ప్రభుత్వం మేలైన వైద్యాన్ని, నష్ట పరిహారాన్ని అందించాలని శ్రీ పవన్ కళ్యాణ్ కోరారు.

రాజానగరంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన కందుల దుర్గేష్

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గంలో రాజానగరం మండల జనసేన పార్టీ ఆఫీస్ ను జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజానగరం ఇంచార్జ్ మేడా గురుదత్, మరేడి శ్రీనివాస్, మాకినీడి శేషాకుమారి, పాఠంశెట్టి సూర్యచంద్ర, పొలిశెట్టి చంద్రశేఖర్, చల్లా లక్ష్మీ, గంటా స్వరూప మరియు వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం

శతఘ్ని న్యూస్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, జనసేన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం మరియు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నేడు రాజానగరం ఇంచార్జ్ మేడా గురుదత్త ప్రసాద్ అధ్యక్షతన రాజానగరంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు, పిఏసి సభ్యులు, నియోజకవర్గాల ఇంచార్జులు, జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 05 ఆగస్టు 2022



ఏపీఎస్డీసీ ద్వారా తీసుకొచ్చిన అప్పుల్లో రూ.6 వేల కోట్లు ఏమయ్యాయి?

★ ఎవరి అభివృద్ధి కోసం ఎటు మళ్లించారు?
★ రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ ను అప్పుల కార్పొరేషన్ గా మార్చేశారు
★ మద్యపాన నిషేధం అని చెప్పి అమ్మకాలను భారీగా పెంచారు
★ మద్యంపై వస్తున్న ఆదాయాన్ని దారి మళ్లిస్తున్నారు
★ మ్యానిఫెస్టోలో మద్య నిషేధం అని చెప్పారు.. ఇప్పుడు ఆ హామీయే లేదు అంటున్నారు
★ మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: రాష్ట్ర అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఏపీ రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీఎస్డీసీ)ను రాష్ట్ర అప్పుల కార్పొరేషన్ గా వైసీపీ ప్రభుత్వం మార్చేసిందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు విమర్శించారు. ఏపీఎస్డీసీ ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తామని, మౌలిక వసతులు కల్పిస్తామని, నాణ్యమైన విద్య, మహిళా సాధికారిత సాధిస్తామని గొప్పలు చెప్పి అప్పులు తీసుకొచ్చిన నాయకులు... దొడ్డిదారిన జేబులు నింపుకొన్నారని తెలిపారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పుల్లో రూ.6 వేల కోట్లు ఏమైపోయాయో లెక్కలు తేలలేదు అని స్పష్టం చేశారు. అవి ఎటుపోయాయి.. ఎవరి అభివృద్ధి కోసం మళ్లించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల నుంచి తీసుకొచ్చిన రూ. 23 వేల కోట్ల రుణాల్లో అమ్మఒడి, చేయూత, ఆసరా పథకాలకు రూ. 16,899 కోట్లు ఇవ్వగా మిగిలిన కోట్లు సంగతి ఏమిటని ప్రశ్నించారు. ఈ అప్పుల వినియోగంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం మంగళగిరి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "ఏపీ స్టేట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ను ప్రభుత్వం 2020 ఆగస్టులో ఏర్పాటు చేసింది. ఈ కార్పొరేషన్ ద్వారా ప్రతి పౌరుడికి చక్కటి సేవలు అందిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, పేదలకు గృహాలు కల్పిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్పొరేషన్ ను వ్యతిరేకిస్తే... వారిని మభ్య పెట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేషన్లు ఏర్పాటు చేసుకోవచ్చని జస్టిస్ మిశ్రా దగ్గర నుంచి లేఖను తీసుకొచ్చి ఇచ్చారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసిన మొదటి ఏడాదిలోనే మోసం చేయాలనే ఒక ప్రణాళికతో బ్యాంకుల నుంచి రూ. 25 వేల కోట్లు రుణాలు తీసుకున్నారు. రుణాలు తిరిగి చెల్లించడానికి ఎస్క్రో అకౌంట్లు ప్రభుత్వం ప్రారంభించింది.

★ రాజ్యాంగ విరుద్ధం... ఆర్థిక క్రమశిక్షణ లేదని కేంద్రం చెప్పింది

రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ రాజ్యాంగ విరుద్ధమని, ఆర్థిక క్రమశిక్షణకు విఘాతం అని గత ఏడాది పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి ప్రకటన చేశారు. రుణాలు మంజూరు చేయడంపై బ్యాంకులను హెచ్చరించారు. అయితే అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 7 నుంచి 9 శాతం వడ్డీకి రూ. 23 వేల కోట్లు రుణాలు తీసుకొచ్చి సంక్షేమ పథకాలకు మళ్లించింది. అభివృద్ధి, మౌలిక సదుపాయలకు ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. కార్పొరేషన్ మొదలు పెట్టినపుడు ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటలు ఏంటి? ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి ఇప్పుడు భవిష్యత్తులో వచ్చే ఆదాయాన్ని కూడా గ్యారెంటీలుగా చూపించి అప్పులు తెస్తున్నారు. కేవలం నాలుగు నెలల్లో రూ.41 వేల కోట్లు అప్పులు తీసుకొచ్చారు.

★ మద్యం అమ్మకాలు ఏడాదికి రూ. 25 వేల కోట్లు

గతంతో పోలిస్తే మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో ఏడాదికి రూ. 25 వేల కోట్లు చొప్పున మద్యం అమ్మకాలు జరిగాయి. దీనిపై రాష్ట్రానికి ఎక్సైజ్ ఆదాయం కోట్లలో ఉంది. ఈ ఆదాయం ఎక్కడికి పోతోంది? మ్యానిఫెస్టోనే మాకు భగవద్గీత, బైబుల్, ఖురాన్ అని చెప్పారు. అధికారంలోకి రాగానే మద్యపానాన్ని నిషేధిస్తామని హామీ ఇచ్చారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశాకే మళ్లీ ఓటు అడుగుతామన్నారు. ఇప్పుడు రాష్ట్ర కేబినెట్ మంత్రే మద్యపాన నిషేధం హామీని అసలు మ్యానిఫెస్టోలోనే పెట్టలేదని అంటుంటే ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదు. మీరు బైబిల్, భగవద్గీత, ఖురాన్ అనుకొనే మ్యానిఫెస్టో మీ దగ్గర లేకపోతే ఆ కాపీలు పంపుతాం. చదువుకోండి. అప్పులు తెచ్చి ఆసుపత్రులు, స్కూళ్లు కడతామని చెప్పారు. అవి లేవుగానీ కొత్త బార్లు మాత్రం వచ్చాయి. మద్యంపై ఆదాయాన్ని పెంచుకోవడానికి తాజాగా మరో 840 బార్లకు లైసెన్సులు ఇచ్చారు. ప్రతి జిల్లాలో గత ఏడాది కంటే ఈ ఏడాది 40 శాతం మద్యం అమ్మకాలు పెరిగాయి. కొన్ని జిల్లాల్లో 70 శాతం వరకూ ఆదాయం పెరిగింది. మద్యం డిపోలు, వాటిలోని నిల్వలు, వ్యాపారం, సరఫరాదారులతో కుదిరిన ఒప్పందాలు వీటన్నింటినీ ఏపీ స్టేట్ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ కు బదలాయించి రాబోయే కొన్నేళ్లపాటు మద్యంపై వచ్చే ఆదాయాన్ని హామీగా చూపించి రూ. 40 వేల కోట్లు రుణాలు తీసుకునేందుకు ప్రణాళికలు రచిస్తోంది. మద్యం ద్వారా వచ్చే ఆదాయం ఎక్కడికిపోతుందో ప్రభుత్వం చెప్పాలి. వేల కోట్లు ఆదాయం వస్తున్నా ఎందుకు అభివృద్ధి చేయడం లేదో ప్రజలకు వివరించాలి. కనీసం రోడ్లు ఎందుకు వేయలేదు? పరిశ్రమలు స్థాపించి ఉపాధి ఎందుకు కల్పించలేదో ప్రజలకు వివరించాలి. ప్రతి పేదవాడికి ఇళ్లు అని చెప్పి ప్రారంభించిన జగనన్న కాలనీల్లో వేల కోట్లు అవినీతి జరిగింది.

★ జగన్ వ్యక్తిగత ఇష్టానికి తగ్గట్టే నిధుల కేటాయింపు

పాలకులు దురాలోచనలతో కాకుండా దూర ఆలోచనతో పనిచేయాలి. కేంద్ర పెద్దలు కూడా ఏపీ అప్పుల విషయంలో స్పందించాలి. బటన్ నొక్కి అన్నీ చేస్తున్నాం అని జగన్ చెబుతున్నారు. ఆ డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయో ప్రజలకు వివరించాలి. ఏ బడ్జెట్ లో అయినా... ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయిస్తారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో జగన్ వ్యక్తిగత ప్రాధాన్యతను బట్టి నిధులు ఇచ్చారు. ఆర్.బి.ఐ గైడ్ లైన్స్ ఇచ్చినా పట్టించుకోవడం లేదు. ఏ రాష్ట్రానికైనా సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ఎంతో అవసరం. భవిష్యత్తులో ఏపీలో చాలా గడ్డు పరిస్థితులు రానున్నాయి. ప్రజలు కూడా ఒకసారి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాల పై ఆలోచన చేయాలి. కేంద్రం ఏ నిర్ణయం చేసినా... జగన్ ఒక్క మాట కూడా అనలేదు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారే కేంద్రం నిర్ణయం సరి కాదని గళమెత్తారు. ప్రజలకు, రాష్ట్రానికి మేలు జరిగే అంశాల పై జనసేన స్పందిస్తుంది. మా ఒత్తిడి వల్లే ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ పనులు ఆగాయి. అమరావతి అభివృద్ధి, పోలవరం విషయాల పై కూడా శ్రీ పవన్ కళ్యాణ్ గారు కేంద్ర పెద్దలతో మాట్లాడారు.

★ తదుపరి కడప జిల్లాలో జనసేన కౌలు రైతుల భరోసా యాత్ర

రైతుల ఆత్మహత్యల వివరాలను గత రెండేళ్లుగా కేంద్ర క్రైమ్ రికార్డ్స్ బ్యూరోకి రాష్ట్ర ప్రభుత్వం అందించడం లేదు. కావాలనే రైతుల ఆత్మహత్యలను దాచి పెడుతున్నారు. కడప జిల్లాలో ముందుగా అనుకున్న దాని కంటే గత మూడేళ్లలో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. తాజాగా మాకు అందిన లెక్కల ప్రకారం కడప జిల్లా మొత్తం మీద 167 మంది కౌలు రైతులు గత మూడేళ్లలో వివిధ కారణాలరీత్యా బలవన్మరణానికి పాల్పడ్డారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలోనే 41 మంది ఆత్మహత్యకు పాల్పడ్డారు. తాజాగా వచ్చిన లెక్కలు చూసి మాకే చాలా ఆవేదన కలిగింది. త్వరలోనే ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలను జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు కలుసుకొని వారికి ఆర్థిక సాయం చేయడంతో పాటు, వారి కుటుంబాలకు అండగా నిలబడి భరోసా నింపుతారని" తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీ పెదపూడి విజయ్ కుమార్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ రియాజ్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, విజయవాడ నగర అధ్యక్షులు శ్రీ పోతిన వెంకట మహేష్, పార్టీ చేనేత వికాస విభాగం ఛైర్మన్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు శ్రీ అమ్మిశెట్టి వాసు, శ్రీ బేతపూడి విజయ్ శేఖర్ పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 05 ఆగస్టు 2022



నాదెండ్లను మర్యాదపూర్వకంగా కలిసిన కైకలూరు జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: మంగళగిరి లోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం నందు రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ (పీఏసీ) గౌరవనీయులు నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకులు.

పార్టీ బలోపేతం కోసం కష్టపడిన, కష్టపడుతున్న ప్రతి జనసైనికులు, జనసేన నాయకులు, వీర మహిళలు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలానే పెద్దలు ముదినేపల్లి మండల అధ్యక్షులు వీరంకి వెంకయ్య నాయకత్వంలో కార్యకర్తలు జనసైనికులు అందరూ కలిసి ముందుకు వెళ్లాల్సిందిగా సూచించారు.

ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు కృష్ణాజిల్లా సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ, కైకలూరు నియోజకవర్గ నాయకులు మోటేపల్లి హనుమాన్ ప్రసాద్, బసింసెట్టి కిషోర్, మండల గౌరవ అధ్యక్షులు పోకల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు వరే హనుమాన్, ఎర్రంశెట్టి శివప్రసాద్, అంబుల భరత్, విజయ్ పాల్గొన్నారు.

తాగునీరు, డ్రైనేజీ, రోడ్డు మార్గం శూన్యం

శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా, పామర్రు నియోజకవర్గం, పామర్రు పంచాయతీ పరిధిలోని వీరాంజనేయ కాలనీ వాసుల అవస్థలు, కనీస మౌళిక సదుపాయాలు లేని కాలనీ, 2004లో ఏర్పాటుచేసిన వీరాంజనేయ కాలనీ, ఇప్పటివరకు త్రాగునీరు డ్రైనేజీ రోడ్లు సదుపాయాలు సరిగా లేవు, చిన్నపాటి వాళ్లు వస్తే రోడ్లన్నీ జలమయం, ఎన్నిసార్లు పంచాయతీ అధికారులు అడిగిన పట్టించుకోని పంచాయతీ అధికారులు పాలకవర్గం, కాలనీవాసులు తమ సమస్యలను జనసేన పార్టీ కార్యకర్తలతో సంప్రదించగా, వీరాంజనేయ కాలనీవాసులు జనసేన పార్టీ కార్యకర్తలు జనసేన పార్టీ పామర్రు ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ తో కలిసి నిరసనగా ర్యాలీతో పంచాయితీ ఆఫీస్ కి వెళ్ళాక అక్కడ పంచాయతీ అధికారులు గాని సర్పంచ్ గాని అందుబాటులో లేరు, సుమారు రెండు గంటలపాటు పంచాయతీ ఆఫీస్ దగ్గర నిరసన తెలిపినారు, రెండు గంటల తర్వాత పంచాయతీ ఆఫీసర్ కి వీరాంజనేయ కాలనీకి మౌళికవసతులు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేయగా సదరు ఆఫీసర్ నెల రోజుల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినాడు, నిరసన చేసే టైంలో జోరున వర్షాన్ని కూడా లెక్కచేయకుండా జనసైనికులు నిరసన తెలియజేశారు జనసేన పార్టీ ఇన్చార్జి నరేష్ మాట్లాడుతూ నెలరోజుల లోపు మౌళికవసతులు ఏర్పాటు చేయకపోతే పంచాయితీ ఆఫీస్ వద్ద నిరాహారదీక్ష చేస్తానని జనసేన పార్టీ తరపున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాపర్ల ఎంపిటిసి కొనపరెడ్డి సుబ్బారావు, కాకి ఝాన్సీ, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పోరుబాట 19 వ రోజు పాదయాత్ర

శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహాన్ని తీసుకెళ్తూ పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తున్నామని రెడ్డి అప్పల నాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను దోపిడీ విధానాలను సైతం ప్రతి ఒక్కరికీ తెలియజేస్తున్నామని ఆయన తెలియజేశారు. 19వ డివిజన్ బూరాయడెంలో గతంలో నేను ఎంపిపిగా, ఎంపిటిసిగా, వెంకటాపురం పంచాయతీ సర్పంచ్ గా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాను. తరువాత వచ్చిన పాలకులు ఎవరు కూడా ఇటువైపుగా చూసిన దాఖలాలు లేవు..ఓ వైపు మంచినీటి సమస్య, రోడ్లు డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్నాయి.ఇప్పటికి కూడా ఇక్కడ స్థానికంగా ఉన్న ప్రజలు పూరి గుడిసెల్లో నివసిస్తున్నారు. వారికి ఎన్టీ ఎన్టీ సబ్ ప్లాన్ కింద హౌసింగ్ లోన్ సౌకర్యాలు కల్పించి తక్షణమే రుణ సదుపాయం ఇప్పించవలసిందిగా అధికార ప్రభుత్వాన్ని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం ఊరికి శివారులో ఉన్న ప్రాంతంగా ఎటువంటి సంక్షేమ పథకాలకు నోచుకోకుండా వెనుకబడి ఉన్నందున సదరు విషయం సంబంధిత అధికారుల ద్వారా అధికార పార్టీ వారికి తెలియపరుస్తున్నాం. రెండు రోజుల క్రితం కలెక్టర్ కి ఈ విషయం పై వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. తక్షణమే ప్రభుత్వం ఈ సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని రెడ్డి అప్పల నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, మండల అధ్యక్షుడు వీరంకి పండు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ఉపాధ్యక్షుడు బొత్స మధు, అధికార ప్రతినిధి అల్లు సాయిచరణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, జాయింట్ సెక్రటరీ ఎట్రించి ధర్మేంద్ర, నాయకులు నిమ్మల శ్రీనివాసు, మహేష్, వల్లూరి రమేష్, ఈశ్వర్ రావు,బుద్ధా నాగేశ్వరరావు, చీమల గోపి, ములికి శ్రీను, మజ్జి హేమంత్, మజ్జి శ్రీను స్థానిక నాయకులు కర్రా రాంబాబు, అంబటి చిరంజీవి, ఆలూరి కిషోర్, కోటి దానేలు, బుల్లి నాని, పెరుమాళ్ళ తంబి, నున్న ప్రభ, బూసే యేబు, దాకారపు రమేష్, దాకారపు రాము, రాజు, నాగరాజు, సాయి, మధు, రాజబాబు, గంగులు,తిరుపతి రావు వీర మహిళలు సరళ, ఉమా దుర్గా తదితరులు పాల్గొన్నారు.

జనంకోసం జనసేన 249వ రోజు

శతఘ్ని న్యూస్: జగ్గంపేట, జనంకోసం జనసేన 249వ రోజులో భాగంగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర జనసేన వనరక్షణ దానిమ్మ మొక్కల పంపిణీ కార్యక్రమం గండేపల్లి మండలం సుబ్బయ్యమ్మపేట గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా గురువారం 800 మొక్కలు పంచడం జరిగింది. ఇప్పటివరకు మొత్తం 20000 దానిమ్మ మొక్కల పంపిణీ జరిగింది.

ఆలూరు నియోజవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసిన నాయకులు: ఎరుకుల పార్వతి

శతఘ్ని న్యూస్: కర్నూలు జిల్లా, గాలి మాటలు చెప్పి గాలికి వదిలేసిన నాయకులు. ఆలూరు నియోజవర్గంలో చుట్టుపక్కల గ్రామాల్లో నుండి ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నా రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నిండు గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గడప గడప కార్యక్రమంలో అభివృద్ధి చేశామని చెబుతున్నారు. తప్ప ఎక్కడా అభివృద్ధి కనిపించడంలేదని ఆలూరు మండలంలో చుట్టుపక్కల గ్రామాల్లో ప్రతి వార్డులో సమస్యలు ఉన్నాయని మరి నాయకులకు కనిపించడం లేదా అని ఘాటుగా జనసేన ఎంపిటిసి ఎరుకుల పార్వతి విమర్శించారు. కొన్నిచోట్ల సిసి రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మురికి నీరు రోడ్లపై నిలచడం వల్ల గ్రామ ప్రజలకు డెంగ్యూ మలేరియా వంటి విశ్వజ్వరాలు వస్తున్నాయని బ్లీచింగ్ పౌడర్ కూడా గ్రామంలో సరిగా చల్లడం లేదని కొన్ని చోట్ల డ్రైనేజీ కాలవలు ఉన్నప్పటికీ ఆ డ్రైనేజీ కాలువలు కూడా నిండిపోయిన పట్టించుకోని అధికారులు. ఇక్కడున్న నాయకులు పదవుల కోసం పాకులాడుతున్నరే తప్ప ప్రజల సమస్యలపై స్పందించడం లేదు అని జనసేన ఎంపీటీసీ ఎరుకుల పార్వతి అన్నారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలపై స్పందించాలని కోరుకుంటున్నానని అన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా బలం

శుక్రవారం, 05 ఆగస్టు 2022



చికిత్స పొందుతున్నా జనసైనికుడుని పరామర్శించిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: కొండెపి, మన జన సైనికుడు సయ్యద్ రియాజ్ ని పాము కాటుకి గురి చికిత్స పొందుతున్నా రియాజ్ ని గురువారం పరామర్శించి, రియాజ్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకోని, రియాజ్ కి ధైర్యం చెప్పడం జరిగినది. అంతే గాక రియాజ్ కి జనసేన అండగా ఉంటుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు అయినా బత్తిన రాజేష్, మండల నాయకులు కాసుల శ్రీనివాస్, సయ్యద్ చాన్ బాషా, సంకే నాగరాజు, పోలిశెట్టి విజయ్ కుమార్, షేక్ సుల్తాన్ భాషా, సయ్యద్ వహీద్, నామ మహేష్, వెంకటేష్ మరియు జన సైనికులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని కామాంధ్రప్రదేశ్ గా మార్చిన వైసీపీ నేతలు: ఆళ్ళ హరి

పోర్న్ స్టార్ లుగా మారుతున్న వైసీపీ నేతలు
రాష్ట్ర రాజకీయాల్లో హుందాతనం లేకుండా చేశారు
మాటల దగ్గర మొదలుపెట్టి వీడియోల వరకు వెళ్లిన వైసీపీ నేతల వికృత చేష్టలు
మహిళలంటే వైసీపీ నేతలకు ఆటబొమ్మల్లా కనపడుతున్నారు
ఇలాంటివాళ్ళకా మనం ఓటు వేసింది అంటూ సిగ్గుపడుతున్న ప్రజలు
జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

శతఘ్ని న్యూస్: రాష్ట్రంలో వైసీపీ నేతల అరాచక, అసాంఘిక కార్యకలాపాలకు అంతే లేకుండా పోతుందని, సాక్ష్యాత్తు మంత్రులు, పార్లమెంట్ సభ్యులే తమ వికృత చేష్టలతో రాష్ట్రాన్ని కామాంధ్రప్రదేశ్ గా మార్చారని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎంపీ గోరంట్ల మాధవ్ జుగుప్సాకరమైన వీడియోపై ఆయన స్పందించారు. వైసీపీ పాలనలో మహిళలకు తగిన గౌరవం లేదని వారిని ఒక ఆట బొమ్మలా చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర రాజకీయాల్లో హుందాతనం లేకుండా పోయిందని, రాజకీయాలను ఈ స్థాయిలో దిగజార్చటం రాష్ట్ర భవిష్యత్ కు మంచిది కాదన్నారు. ఒక మంత్రి అరగంట అంటూ మరో మంత్రి గంట అంటూ మాట్లాడిన మాటలు మాత్రమే ఇప్పటివరకు విన్నామని ఇప్పుడు ఒక నీలి వీడియోలో సాక్ష్యాత్తు పార్లమెంట్ సభ్యుడే పోర్న్ స్టార్ అవతారం ఎత్తటం నీచమన్నారు. అసలు ఇలాంటి పరిస్థితుల్లో ఎలా స్పందించాలో అర్థం కావటం లేదన్నారు. గతంలో ఒక ప్రజాప్రతినిధి మీద ఆరోపణ వచ్చినా, అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొన్నారని ఆరోపణలు వచ్చిన వెంటనే చర్యలు తీసుకునేవారని, వైసీపీలో మాత్రం అలాంటి వారికి ప్రమోషన్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వైసీపీ అధినేత రాష్ట్రాన్ని అప్పులకుంపట్లోకి నెట్టి సంక్షేమం పేరుతో బటన్ నొక్కుతుంటే, ఆయన సహచరులు తమ హోదాని, గురుతర బాధ్యతని మరచి బట్టలిప్పి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. మంత్రులు, వైసీపీ నేతలు ఇలా తయ్యారవ్వటానికి ముఖ్యమంత్రి కూడా ఒక కారణమని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనేవి ఎక్కడా జరగకపోవడంతో మంత్రులు, శాసనసభ్యులకు చేయటానికి పని ఏమిలేక ఇలాంటి నీచమైన పనులకు దిగుతున్నారన్నారు. ఇలాంటి వారినా మేము దేవాలయ్యాల్లాంటి పార్లమెంటుకి, అసెంబ్లీకి పంపించింది అని ప్రజలు సిగ్గుపడుతున్నారన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు బాధ్యతతో హుందాతనంతో మెలగాలని లేనిపక్షంలో ప్రజలు రోడ్ల మీద కూడా తిరగకుండా వైసీపీ నేతలపై తిరగబడతారని ఆళ్ళ హరి హెచ్చరించారు.

మూగజీవాల మృత్యువాతతో నష్టపోయిన గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలి

పిడుగుపాటుకు 33 మూగజీవులు మృత్యువాత పడిన కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి...
జనసేన మాజీ ఎంపీటీసీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు సాయిబాబా దూరియా.

శతఘ్ని న్యూస్: అల్లూరి జిల్లా, అరకు నియోజకవర్గం, పెదబయలు మండలంలోని ఇంజరి అటవీ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం పడిన భారీ వర్షాల కారణంగా పిడుగుపాటుకు 33 మూగజీవులు మృత్యువాత పడ్డాయి. ఒకేసారి గిరిజన కుటుంబాలు ఇంత భారీ నష్టం జరగడంతో గిరిజనులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు మాజీ ఎంపిటిసి సాయిబాబా దురియా ప్రభుత్వాన్ని నష్టపోయిన గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలని.. తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ విషయమై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ పిఓ దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.

లండన్ కలెక్షన్స్ ను ప్రారంభించిన శివదత్ బోడపాటి

శతఘ్ని న్యూస్: తుని పెంటకోట రోడ్డులో గురువారం లండన్ కలెక్షన్స్ అనే నూతన బట్టల వ్యాపారాన్ని పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివదత్ బోడపాటి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.

జనసేనలో నూతనంగా మైనారిటీల చేరికలు: గాదె వెంకటేశ్వరరావు

శతఘ్ని న్యూస్: పొన్నూరు నియోజకవర్గంలో పలువు పొన్నూరు టౌన్ మైనార్టీ నాయకులు గురువారం జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో పార్టీలో మైనారిటీ నాయకులు చేరారు..
షేక్.కరీముల్లా(సోని), షేక్.బాబు(నూరి), షేక్.లియాకతు అలీ, షేక్.బాజీ, జానీ లను గాదె జనసేన కండవా వీరి మెడలో వేసి ఆహ్వానించడం జరిగింది. వీరు గతంలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా ఉన్నవారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరడం జరిగింది..
గాదె మాట్లాడుతూ: జనసేన పార్టీలో కుల, మతాలకు అతీతంగా అందరిని పార్టీలోకి ఆహ్వానిస్తుంది. మా పార్టీ సిద్ధాంతంలో ఒకటైన కులాలకు అతీతంగా.. మతాల ప్రస్తావన లేని రాజకీయం చేస్తామని చెప్పడం జరిగింది. అందుకని గత కొన్ని నెలలుగా జనసేన పార్టీలోకి ఎంతోమంది వైసీపీ నాయకులు అలాగే తెలుగుదేశం నాయకులు మా పార్టీలో చేరడం జరిగింది.. భవిష్యత్తులో ఇంకా చాలామంది మా పార్టీలోకి చేరటానికి ముందుకు వస్తున్నారని తెలియజేయడమైనది. పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తూ అలాగే కొత్త,పాత అని తేడా లేకుండా అందరం కలిసి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తా మని తెలియజేశారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 05 ఆగస్టు 2022

లక్ష్మీ నరసింహస్వామి బృగు తీర్థ అభివృద్ధి పనులు చేపట్టండి: లక్ష్మణ కుటాల



శతఘ్ని న్యూస్: కదిరి: శ్రీ మద్ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బృగు తీర్థాన్ని అధికారుల, నాయకుల నిర్లక్ష్యం కారణంగా శవాలు, కళేబరాలు, మురికి నీరు చేరి మురుగు కాలువలాగా మారిపోయింది. దీనివల్ల మురుగు నీటి వల్ల దోమలు, పురుగు పుట్రవల్ల అక్కడ నివసించే స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే 14.11.19 వ తేదీన స్వామి వారి బృగు తీర్థ అభివృద్ధి పనులు ప్రారంభించి మూడు సంవత్సరాల కాలం గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన ప్రతిసారీ పూర్తి చేస్తాం అంటూ దాటవేత ధోరణితో కాలయాపన చేస్తున్నారు. కోనేరు అభివృద్ధి కోసం కేటాయించిన 2.50 కోట్ల రూపాయలకు పైగా నిధులు ఏమయ్యాయి అని స్థానికులు, భక్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అనుభవం లేని వారికి పుష్కరిణి అభివృద్ధి పనులు అప్పగిస్తే వాళ్ళ ఇష్టానుసారం నాణ్యమైన పనులు చెయ్యకుండా అరకొర పనులు చేసి చేతులు దులుపుకోవాలని చూసిన తరుణంలో శ్రీ మద్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆగ్రహించిన విధంగా ఎన్నడూ లేని విధంగా కదిరి పట్టణంలో అకాల వర్షాలకు వరదలు వచ్చి కోనేరు మొత్తం కొట్టుకొని వెళ్ళిపోయింది.

శ్రీ మద్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం నిత్యం వేలసంఖ్యలో కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు గతంలో కోనేరులో స్థానం ఆచరించి దర్శనం కోసం వెళ్లేవారు ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడం వల్ల భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా మరొక 6 నెలల్లో శ్రీ మద్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవ్వనున్నాయి అప్పుడు హడా విడి చేసే బదులు ముందుగానే కోనేరు అభివృద్ధి పనులు పూర్తి చేస్తే కదిరి పట్టణ ప్రజలు, స్వామి వారి భక్తులు ఎంతో సంతోషిస్తారని కదిరి జనసేన పార్టీ తరపున శ్రీ సత్యసాయి జిల్లా జనసేన కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల తెలియజేసారు.

జనసేన పార్టీ నెల్లూరు నగర కమిటీ నియామకం

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ నగర, పట్టణ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా నెల్లూరు నగర కమిటీ నియామకానికి పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆమోదం తెలిపారు. అధ్యక్షునిగా శ్రీ దుగ్గిశెట్టి వెంకట సుజయ్ బాబును నియమించారు. ఈయనతోపాటు మొత్తం 33 మంది సభ్యులతో నగర కమిటీని నియమించారు. నెల్లూరు నగర కమిటీ వివరాలు..

ఉపాధ్యక్షులు
శ్రీ ముత్యాల సాయి
శ్రీ షేక్ అర్షద్ అయూబ్

ప్రధాన కార్యదర్శులు
శ్రీ మేదురు వర కుమార్
శ్రీమతి గాదం నవీన
శ్రీ అబ్దుల్ రెహ్మాన్
శ్రీ జుతారు మహేష్ శర్మ

కార్యదర్శులు
శ్రీ ఎగ్గి సురేష్
శ్రీ అళహరి జీవన్
శ్రీమతి పాదర్తి సుకన్య
శ్రీమతి తలుపూరి ఉమాదేవి
శ్రీ షేక్ ఖాదర్ మస్తాన్
శ్రీ జొన్నలగడ్డ హేమచంద్ర
శ్రీ షేక్ మొయినుద్దీన్
శ్రీమతి లంబంచెరువు కృష్ణవేణి
శ్రీ షేక్ అజీజ్
శ్రీ షేక్ సాయిబాబు

సంయుక్త కార్యదర్శులు
శ్రీమతి దాసరి మాధురి
శ్రీ పత్తి రాము
శ్రీ కలాయి చిన్న రాజా
శ్రీ బత్తా శ్రీకాంత్
శ్రీ అముదల సుమంత్
శ్రీ యర్రంశెట్టి వాసు
శ్రీ దుగలూరు ఉదయ్ కుమార్
శ్రీ కొల్లు వెంకట కళ్యాణ్
శ్రీ ఉప్పలపాటి రమేష్ రాజు
శ్రీ పెనేటి నాగేంద్రబాబు (చిన్న)
శ్రీమతి షేక్ రిహాన
శ్రీ గంగినేని శ్రావణ్ కుమార్
శ్రీ ఉమ్మనబోయిన బాలారావు
శ్రీ షేక్ రఫీ
శ్రీ పూడి జనార్ధన్ రావు
శ్రీ కొల్లిపాక ప్రసాద్
శ్రీ శరవణ్

ఒరిస్సాం గ్రామంలో జనసేన బలోపేతం కోసం కరిమజ్జి సుడిగాలి పర్యటన

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం, పైడిభీమవరం పంచాయతీ ఒరిస్సాం హరిజనుల కాలనీలో పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో గురువారం ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు సోసైటి బ్యాంకు మాజీ చైర్మన్ కరిమజ్జి. మల్లీశ్వరావు పల్లె పల్లెకు అలుపు ఎరుగని ప్రచారం చేస్తూ జనసేన మ్యానిఫెస్టో మరియు సిద్దాంతాలు ప్రజల్లోకి తీసుకువెళు తున్నారు. రాష్ట్రానికి రాజధాని లేదు.. రాష్ట్రంలో జాబులు కల్పించలేకపోవడం వల్ల రోజురోజుకీ నిరుద్యోగులు పెరిగిపోతున్నారు. యువత అందరికే జాబులు రావాలి, మన రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని ఆదరించి, గాజు గ్లాస్ గుర్తుకి ఓటు వేసి, జనసేన పార్టీని గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా రిక్వెస్ట్ చేయడం జరిగింది. ప్రజలకు అర్థమైన రీతుల్లో వివరిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గెలిచినట్లు అయితే సంవత్సరానికి 5గ్యాస్ సిలిండర్ల ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. తెల్లరేషన్ కార్డుదారులకు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. వ్యవసాయం చేసిన రైతులకు పెన్షన్ సౌకర్యం కలదు. వృద్ధులకు వృద్ధాశ్రమం నిర్మించడం జరుగుతుంది. పవన్ కళ్యాణ్ గారు ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు కాబట్టి అలాంటి నాయకుడుని గెలుపించుకోలసిన బాధ్యత మనపైన ఉంది. అలాగే ప్రతి పల్లెకు ప్రతి గ్రామానికి ప్రతి గడపకి నిత్యం ప్రజల దగ్గరకి వెల్లడం జరుగుతుంది. మేము ప్రతి గడపకు ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరిని కలిసి ప్రజలకు అర్థమైన రీతిలో జనసేన మేనిఫెస్టో వివరించడం జరిగిందిఈకార్యాక్రమంలో రణస్థలం మండలం కృష్ణాపురం పంచాయతీ జనసేనపార్టీ యంపిటీసి అభ్యర్థి పోట్నూరు.లక్ష్మునాయుడు హజరైనారు. పవనన్న ప్రల్లెబాట ప్రారంభించి 96వరోజులుగా సుదీర్ఘంగా ప్రజల దగ్గరకి వెళ్లి పలు కుటుంబాలను కలిసి మేనిఫెస్టో గురించి వివరంగా చెప్పడం జరిగింది. పవనన్న ప్రజాబాట తాము ప్రారంభించిన ప్రజలనుండి అపూర్వమైన స్పందన లభిస్తోందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఒక్క ఛాన్స్ జగన్ కి ఇచ్చాం అని ఓటేసిన వారెవరూ ఈసారి వైసీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్, గౌరి, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జనసేన పట్టణాధ్యక్షుల నియామకం

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ పట్టణాధ్యక్షుల నియామక ప్రక్రియ కొనసాగుతోంది. ఉమ్మడి నెల్లూరు జిల్లాకి సంబంధించి మూడు పట్టణాలకు అధ్యక్షుల నియామకానికి పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆమోదం తెలిపారు. పట్టణ కమిటీలను త్వరలో సంబంధిత జిల్లా అధ్యక్షులు ప్రకటిస్తారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పట్టణాధ్యక్షుల వివరాలు...

పట్టణం అధ్యక్షులు
కావలి – శ్రీ పొబ్బా సాయి విఠల్
వెంకటగిరి – శ్రీ రామారావు అనిల్ కుమార్
గూడురు – శ్రీ పెద్దిశెట్టి ఇంద్రవర్ధన్ కుమార్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో జనసేన పట్టణాధ్యక్షుల నియామకం

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ పట్టణాధ్యక్షుల నియామక ప్రక్రియకు సంబంధించిన కసరత్తు ప్రారంభమయ్యింది. గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లాకి సంబంధించి పది పట్టణాలకు అధ్యక్షుల నియామకానికి పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆమోదం తెలిపారు. పట్టణ కమిటీలను త్వరలో సంబంధిత జిల్లా అధ్యక్షులు ప్రకటిస్తారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పట్టణాధ్యక్షుల వివరాలు...

పట్టణం అధ్యక్షులు
హిందూపూర్ – శ్రీ బోయ చంద్రశేఖర్
రాయదుర్గం – శ్రీ మహబూబ్ బాషా
గుత్తి – శ్రీ పాటిల్ సురేష్
తాడిపత్రి – శ్రీ కందుకూరి నరసింహాచారి
గుంతకల్ – శ్రీ బండి శేఖర్
మడకశిర – శ్రీ తీరకన్న యశ్వంత్

పుట్టపర్తి – శ్రీ బొగ్గరం శ్రీనివాసులు
పెనుగొండ – శ్రీ పెనుగొండ లోకేష్
కదిరి – శ్రీ కాయల వెంకట చలపతి
కళ్యాణదుర్గం – శ్రీ చలపాడి రమేష్